క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



కుమ్మెతలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దపప్పూరు: మండలంలోని కుమ్మెత, కె.పెండేకల్లు, పెద్దపప్పూరు ఆర్డీటీకాలనీ, షేక్‌పల్లి గ్రామాల్లో సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నరు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీలు నాగవేణి, అనిల్‌కుమార్ రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామయ్య, నాగలింగేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సర్పంచు ఓబులమ్మ, గంగన్న, నామనాంకపల్లి రఘునాథరెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, నరసాపురం రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఖాదర్‌బాషాను పరామర్శిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

తాడిపత్రి అర్బన్: టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఖాదర్‌బాషాను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. గన్నెవారిపల్లి కాలనీకి చెందిన ఖాదర్‌బాషా ఇటీవల టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచు చింబిలి వెంకటరమణ అనుచరులు ఖాదర్‌బాషాపై ఆదివారం రాత్రి కత్తితో దాడి చేశారు. గాయపడిన అతడిని అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. హర్షవర్ధన్ రెడ్డి సోమవారం గాయపడ్డ ఖాదర్‌బాషను పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక




బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి న్యాయవాదుల బార్ అసోసియేషన్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఆర్.రామాంజనేయులరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ఏపీ రమణారెడ్డి, డి.శివయ్య, జనరల్ సెక్రటరీగా వై.శ్రీనివాసులు, కోశాధికారిగా డి.శివరామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఎ.కుమారస్వామి, కోర్టు సెక్రటరీగా ఎస్. చంద్రమోహన్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా కే శ్రీనివాసులు, మహిళా రెప్రజెంటేటివ్‌గా ఎ. రాజేశ్వరి ఎన్నిక్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నూతన బార్ అసోసియేషన్ సభ్యులు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

బుక్కరాయసముద్రం: మహిళలు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి సూచించారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై వారం రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు జీవనోపాధులు పెంపొందించుకునేలా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. చిరు ధాన్యాలతో తయారు ఆహార పదార్థాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమంలో ఆత్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి, కేవీకే శాస్త్రవేత్తలు సుధారాణి, డాక్టర్ కిషోర్‌రెడ్డి, డాక్టర్ మాధవి, చందన, మహిళలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



చెర్లోపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ రోషన్, ఎస్ఐ శరత్ చంద్ర

పెద్దపప్పూరు: మండలంలోని కొట్టాలపల్లి, పసలూరు, పెద్దయక్కలూరు, చెర్లోపల్లి, తురకపల్లి, బొందలదిన్నె తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం యాడికి సీఐ రోషన్, ఎస్ఐ శరత్‌చంద్ర పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించి, వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు.

40 ఏళ్లు తిరిగినందుకు జేసీ వెన్నుపోటు



చిక్కేపల్లిలో జేసీ అనుచరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే పెద్దారెడ్డితో జేసీ సన్నిహితుల ఆవేదన
- ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

యాడికి: జేసీ ప్రభాకర్‌రెడ్డి వెంట 40 ఏళ్లు నడిచి, ఆయన కోసం ఎన్నో కేసులు పెట్టించుకుని నానా కష్టాలు పడ్డ మాకు వెన్నుపోటు పొడిచాడని వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు రామక్రిష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే పెద్దారెడ్డితో వాపోయారు. మండలంలోని చిక్కేపల్లిలో సోమవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన జేసీ సన్నిహితులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ అధిపత్యం కోసం జేసీ ఎన్నో దాడులు చేయించడానికి ప్రత్నించాడన్నారు. గ్రామ సమీపంలో జీపు బ్లాస్టింగ్‌లో నిందితులుగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. కోర్టు వాయిదాల కోసం జీపును ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదన్నారు. ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు గ్రామం విడిచి కర్నూలు జిల్లాకు వెళ్లి వ్యాపారాలు చేసుకుంటున్నామన్నారు. పాదయాత్రలో రాయలచెరువుకు వచ్చిన నారా లోకేష్ మీటింగ్‌కు వెళ్లిన మమ్మల్ని పట్టించుకోకుండా దూరంగా ఉన్నారన్నారు. దగ్గరకు వెళ్లి మాట్లాడితే కసురుకున్నారన్నారు.అలాంటి వ్యక్తిని నమ్ముకుని ఇన్నాళ్లు రాజకీయం చేసినందుకు అసహ్యం వేసి దమ్మున్న నాయకుడి వెంట ఉంటే మేలన్న నమ్మకంతో పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో 25 కుటుంబాలతో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచు ఉమాదేవి, నాయకులు రఘునాథరెడ్డి, ఈశ్వరరెడ్డి, బాదుల్లా, బాలపుల్లయ్య, మునిరెడ్డి, శివారెడ్డి, పోమశేఖర్ రెడ్డి, రామేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చిక్కేపల్లి సర్పంచ్ నాగలక్ష్మమ్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, పార్టీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు బాలారమేష్‌బాబు, భోగతి బ్రహ్మానందరెడ్డి, జేసీ నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ అంతం: ఎమ్మెల్యే

జేసీ అనుచరుల చేరికతో చిక్కేపల్లిలో 40 ఏళ్ల ఫ్యాక్షన్‌కు అంతం పలికినట్టైందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. అవసరానికి వాడుకుని వదిలి వేయడం జేసీ ప్రభాకర్‌రెడ్డి నైజమన్నారు. జేసీ వల్ల కేసులు పెట్టించుకుని ఫ్యాక్షన్‌తో పొలాలు వదులుకుని దుర్భర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలను చేసుకోవాల్సిన పరిస్థితిని జేసీ కల్పించడం దురదృష్టకరమన్నారు. జేసీ వల్ల వారు పడ్డ ఇబ్బందులు, అవమానాలను చెప్తుంటే నాకే బాధగా ఉందన్నారు. నమ్మి పార్టీలోకి వచ్చిన వారికి అండగా ఉంటానన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఫ్యాక్షన్‌ను రూపుమాపేందుకు కృషి చేస్తున్నాన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం 30 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామానికి చెందిన నాగరాజు, లక్ష్మన్న, సుబ్బన్న నారాయణస్వామి, నరసింహ తదితర కుటుంబాలు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన పెద్దవడుగూరు మండలవాసులతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి

- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించండి
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని, ఇంటింటికీ వెళ్లి మన ప్రభుత్వంలో కలిగిన లబ్ధిని వివరించి, జగన్‌ను మళ్లీ సీఎం చేసకుందామని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కసాపురం గ్రామంలో నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని వాసవీ కల్యాణమండపంలో కసాపురం, దోసలుడుకి, గుండాల తండా, మొలకలపెంట, కొంగనపల్లి, ఓబుళాపురం గ్రామాల కార్యకర్తలతో ఎమ్మెల్యే విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధిని చేసి చూపించిందని, నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధిని చేకూర్చిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే వైఎస్సార్‌సీపీకి మరోసారి ఘన విజయాన్ని కట్టబెడతాయన్నారు. రాష్ట్రానికి జగనన్న లాంటి ముఖ్యమంత్రి చాలా అవసరమన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామన్నారు. రాబోవు రెండు నెలలు ఎంతో కీలక సమయమని, కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా క్రమశిక్షణతో పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలుపుబాటలో నడిపించాలన్నారు. గుంతకల్లులో భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వీరశైవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రావు, సీనియర్ నాయకుడు మల్లికార్జున శాస్త్రి, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, మండల యువజన కన్వీనర్ బెస్త మనోహర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధనలపై అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను మార్చు కుంటున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంటీఐ) ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల పరిశోధనలపై, విద్య, సన్నిహితంగా సహకరించుకునేందుకు అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ తెలిపారు. సీఎంటీఐ సంస్థ నిపుణులను అభివృద్ధి చేయడానికి శిక్షణ, నియామకాల కోసం 200 కంటే ఎక్కువ కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. జ్ఞానాన్ని పంచుకోవడం, ఉమ్మడి పరిశోధనలు నిర్వహించడం, నిర్మాణాత్మక పరిశ్రమ కోసం కొత్త కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, ఈ ఒప్పందం లక్ష్యం అన్నారు. సీఎంటీఐ, ఎస్ఆర్ఐటీ, నిర్మాణాత్మక ప్రాజెక్ట్ నిర్వహణ, అభ్యాస అనుభవాలను మెరుగు పరచడంలో ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. కార్యక్రమంలో టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీ పోస్టర్ల తొలగింపు

యల్లనూరు: మండలంలోని శింగవరం, కల్లూరు గ్రామాల్లో బాబు షూ్యరిటీ...భవిష్యత్తు గ్యారెంటీ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్, బండారు శ్రావణి ఉన్న పోస్టర్లను వీఆర్ఏలు తొలగించారు. టీడీపీకి ఎన్నికల కోడ్ వర్తించదా? అంటూ సోమవారం సాక్షిలో కథనానికి అధికారులు స్పందించారు. అధికారుల ఆదేశాల మేరకు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఉదయం నుంచి పల్లెల్లో బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించే పనిలో పడ్డారు. కాగా కొత్తపల్లిలో టీడీపీ పోస్టర్లును తొలగించేందుకు వీఆర్ఏలు వెళ్తే కొంతమంది టీడీపీ నాయకులు వాగ్వాదానికి వచ్చారని, వాటిని మంగళవారం తొలగిస్తామని అధికారులు తెలిపారు.

విగ్రహాలకు ముసుగు

గార్లదిన్నె: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండల యంత్రాంగం అప్రమత్తమైంది. మండల వ్యాప్తంగా అధికారులు బృందాలుగా ఏర్పడి సోమవారం రాజకీయ నేతల ప్రచార బోర్డులు, ఫెక్సీలు తొలగించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల గోడలకు అతికించిన పోస్టర్లు తొలగించారు. గార్లదిన్నె, మర్తాడు, కల్లూరు, తలగాచిపల్లి, తిమ్మంపేట గ్రామాల్లో మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు ముసుగు వేశారు. అలాగే అనుమతులు లేకుండా ఎటువంటి ప్రచార బోర్డు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని, చేస్తే చర్యలు తీసుకుంటామని మండల ఎన్నికల అధికారి వెంకటలక్ష్మి హెచ్చరించారు.

సంక్షిప్త సమాచారం

సాయుధ దళాల కవాతు

గార్లదిన్నె: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రం గార్లదిన్నె, కల్లూరు, మర్తాడు, కోటంక గ్రామాల్లో సీఐ శ్రీధర్, ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ దళాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతారణంలో నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.

వాహనాల తనిఖీ

గుత్తి: పట్టణంలోని గాంధీ సర్కిల్, రాయల్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్లో సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీ రసూల్, సిబ్బంది కలసి వాహనాలు తనిఖీ చేశారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలి

గుత్తి రూరల్: గర్భిణులు ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం బాచుపల్లి గ్రామంలోని జంగాల కాలనీలో గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఉద్యోగి రామకృష్ణ తన తల్లి జ్ఞాపకార్థం రూ.10వేలు విలువ చేసే ఐరన్ సిరప్, ప్రొటినెక్స్ పౌడర్ డబ్బాలను 50 మంది గర్భిణులకు అందజేశారు. వైద్య సిబ్బంది రమణమ్మ, రెడ్డమ్మ, ఆంజనేయులు, శివప్రసాద్, సునీత, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్‌లో ఉన్న పద్మనాభయ్య ఫ్యాక్టరీ అంగన్‌వాడీ కేంద్రం, సుందరయ్య కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం సీడీపీఓ ఢిల్లీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, మహాలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని జంగాల కాలనీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల్లో సీడీపీఓ, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

35 మందికి ఉద్యోగాలు

బుక్కరాయసముద్రం: మండలంలోని గుత్తి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 35 మంది ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ ఆదినారాయణ తెలిపారు. బెంగళూరుకు చెందిన ఆల్‌సెక్ టెక్నాలజీస్ మల్టీ నేషనల్ కంపెనీ ప్రతినిధులు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని కళాశాల యాజమాన్యం సత్య నారాయణ, రామ కుమార్, ప్రిన్సిపల్ ఆది నారాయణ, అధ్యాపకులు అభినందించారు.

ఆటో, బైక్ ఢీ: ఒకరికి గాయాలు

గుత్తి: పోతుదొడ్డి గ్రామానికి చెందిన ఓబులేసు బైక్‌లో అనంతపురం వైపు నుంచి గుత్తి వైపు వెళ్తుండగా ఎదురుగా ఆటో ఢీ కొంది. ప్రమాదంలో గాయపడిన ఓబులేసుని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం



కదవకల్లులో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- శింగనమల నియోజకవర్గంలో దూసుకెళ్తున్న అభ్యర్థి వీరాంజనేయులు

పుట్లూరు: వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు నియోజకవర్గ పర్యటనతో ప్రత్యర్థులకు అందనంతగా దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, యల్లనూరు, పుట్లూరు మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ , వారి కష్టాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు, జగనన్న ప్రజా సంక్షేమ పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఆయన చేపట్టిన మొదటి విడత నియోజకవర్గ పర్యటన సోమవారం ముగిసింది. పుట్లూరు మండలంలోని ఎ.కొండాపురం, అరకటివేముల, సూరేపల్లి, కడవకల్లు, సంజీవపురం, దోశలేడు, ఓబుళాపురం, చెర్లోపల్లి, మడ్డిపల్లి, చాలవేముల, కుమ్మనమల, రంగరాజుకుంట, కొండుగారికుంట, మడుగుపల్లి, జంగంరెడ్డిపేట, ఎల్లుట్ల గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రయోజనం చేకూరేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించాలన్నారు. మన పిల్లలకు ఇచ్చే అతి పెద్ద ఆస్తి విద్య మాత్రమే అని నమ్మిన జగనన్న 'నాడు–నేడు' కార్యక్రమం ద్వారా మార్పు తీసుకొచ్చారని కొనియాడారు. గతంలో చిన్నపాటి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాలంటే మండల కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలు అందేలా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లతో పాటు వలంటీర్ వ్యవస్థ ద్వారా సేవలను సులభంగా అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మరో మారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకర్‌నారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు నాగార్జునరెడ్డి, మూలి వెంకటరామిరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, సుబ్బారెడ్డి, కేశవనాయుడు, సుబ్రమణ్యం, నాగేశ్వరరెడ్డి, రామాంజులరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేష్, హరి, సాయినాథరెడ్డి, శ్రీరామిరెడ్డి, నాగభూషణం, నాగముని, పెద్దిరాజు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వృద్ధురాలికి వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: మండలంలోని దోసలేడు గ్రామంలో సోమవారం పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. జగనన్న చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో హరీష్‌కుమార్, రంగనాయకులు, సీతారాముడు, ఆంజనేయులు, రమణయ్య ఉన్నారు. వారికి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీ రాఘవరెడ్డి, మూలి వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణాయాదవ్, ఆదినారాయణరెడ్డి, నరసింహారెడ్డి, బయన్న తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయులును గెలిపించుకుందాం

శింగనమల: వైఎస్సార్‌సీపీ శింగనమలఅభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ విజయానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సోమవారం శింగనమలలో నూతనంగా పదవులు చేపట్టిన వైఎస్సార్‌సీపీ నాయకులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలో సామాన్య కార్యకర్త అయిన వీరాంజనేయులుకు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారన్నారు. ఆయన భార్య ప్రమీలను నాటక అకాడమీ చైర్ పర్సన్‌గా నియమించారన్నారు. మండలంలో పలువురికి పార్టీ రాష్ట్ర, జిల్లా , మండల కమిటీల్లో స్థానం కల్పించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వీరాంజనేయులును గెలిపించి శింగనమల సెంటిమెంట్‌ను నిరూపించుకుందామన్నారు. అనంతరం నూతనంగా పార్టీ కమిటీల్లో ఎన్నికైన రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బండి లలిత కళ్యాణి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పేట వెంకటనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ, మండల యూత్ విభాగం అధ్యక్షుడు బెస్త ప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాటక అకాడమి చైర్‌పర్సన్ సీహెచ్ ప్రమీల, సర్పంచువెంకటరాముడు, ఎస్పీ నారాయణరెడ్డి, ముత్యాల ఆదినారాయణరెడ్డి, ఎస్టీ ల్ రాష్ట్ర ప్రధాకార్యదర్శి శ్రీనివాసులు, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో పదవులు పొందిన వారిని సన్మానం చేస్తున్న దృశ్యం

ఓటరు జాబితా పక్కాగా తయారు చేయండి

గుత్తి రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తప్పుల్లేని ఓటరు జాబితా తయారు చేయాలని గుంతకల్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి సూచించారు. సోమవారం పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఓటరుగా నమోదుకు ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 15 వరకూ అవకాశం కల్పించందన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు వస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, రాజకీయ పార్టీలు కోడ్ ఉల్లంఘించకుండా నిఘా ఉంచాలన్నారు. రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగు వేయడంతోపాటు పోస్టర్లు ఉంటే తొలగించాలన్నారు. ఎన్నికల నిర్వహణ, అధికారుల విధులు, అనుసరించాల్సిన విధానాల గురించి ఆర్డీఓ వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భారతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పది పరీక్షలు ప్రారంభం

సాక్షి నెట్‌వర్క్: పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు పరీక్ష సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కేంద్రాల వద్ద సందడి నెలకొంది. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గుంతకల్లు మండల, అర్బన్ ఏరియాల్లో విద్యార్థుల కోసం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,295 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 108 మంది విద్యార్థులు గైర్హాజయ్యారు. గుత్తిలో 2,095 మంది విద్యార్థులకు గాను 91 మంది గైర్హాజరయ్యారు. పామిడిలో 848 మంది విద్యార్థులకు గాను 68 మంది గైర్హాజరయ్యారు. టీసీహైస్కూల్, సరస్వతీ విద్యా మందిరంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను డీఈఓ బీ వరలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. గార్లదిన్నె మండలంలో 572 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 14 మంది గైర్హాజరయ్యారు. యల్లనూరులో 278 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఐదుగురు గైర్హాజర్యారు. బుక్కరాయసముద్రం మండలంలో 826 మంది విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా వీటిలో 57 మంది గైర్హాజరయ్యారు. తాడిపత్రి పట్టణంలోని 9 కేంద్రాల్లో నిర్వహించిన మొదటి రోజు తెలుగు పరీక్షకు 2,774 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 51 మంది గైర్హాజరయ్యారు. యాడికిలో 840 మందికి గానూ 33 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పెద్దవడుగూరులో 629 మందికి గానూ 27 మంది గైర్హాజరయ్యారు. పెద్దపప్పూరులో 463మంది హాజరు కావాల్సి ఉండ 37 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు



తాడిపత్రిలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల సందడి



గుత్తిలో టెన్త్ విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న గేట్స్ సిబ్బంది

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

గుత్తి: ఎండ తీవ్రత దృష్ట్యా పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. గుత్తిలోని ఏడు పరీక్ష కేంద్రాలు, గుంతకల్లులోని ఎనిమిది పరీక్ష కేంద్రాల వద్ద పదో తరగతి విద్యార్థులందరికీ గేట్స్ సిబ్బంది మజ్జిగ అందజేశారు. కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా టెన్త్, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు రాసే సమయంలో మజ్జిగను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీడీలు నాసిర్ హుస్సేన్, జోయెల్, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

తాడిపత్రి డివిజన్
9912220722, 9010223701
9912220732, 9010588846